# అవగాహన

## వి. హరికృష్ణ

శ్రీవిద్య పాఠం చెప్తూంటే స్టూడెంట్స్ నాగస్వరం వింటూన్న నాగుబాముల్లా తల ఊపుతూ ఆసక్తిగా వింటున్నారు.

ఆమె క్లాసంటే పిన్‌డ్రాప్ సైలెన్స్!

శ్రీవిద్య పిల్లల్నేమీ అనదు, కొట్టదు, ఓ విధమైన శాసనం ఆమె గొంతులోనే వుంది. చెప్పే మాట ధోరణిలోనే వుంటుంది.

అదే కఠినంగా మందలించడం, బెత్తంతో కొట్టడం స్థాయి దాటింది. అంత ప్రత్యేకత కలది కాబట్టే ఆమె క్లాసంటే స్టూడెంట్స్ ఎగనామం పెట్టకుండా వస్తారు.

అది కో–ఎడ్యుకేషన్ స్కూలు.

ఆడ–మగ కలిసి ఒకే క్లాసులో చదువుకొంటూండడంవల్ల పైపెచ్చు శ్రీవిద్య రంభలాంటి అందగత్తె కాకపోయినా స్త్రీకుండాల్సిన హంగులు సమపాళ్ళలో ఫర్వాలేదనిపించేంతగా–వడక, చూపుల్లో కొట్టొచ్చినట్టుగా ఆకర్షణ ఆడపిల్లలకే కనిపిస్తూంటుంది. ఇక మగ పిల్లల సంగతి చెప్పాలా?

అది పధ్నాలుగేళ్ళ ప్రాయం దాటిన మగపిల్లల క్లాసు. అప్పుడే మొలక మీసాలు, మనసు–చూపులో ఆడదంటే తెలియని ఆసక్తి తలెత్తుతున్నందున శ్రీవిద్య ఎంత గురువైనా, ఆమె చెప్పే పాఠాలకన్నా, మూర్తినే రెప్పార్పకుండా చూస్తుంటారన్న సంగతి శ్రీవిద్యకూ తెలుసు!

ఏ లేడీ టీచరూ విద్యార్థులను 'నాకేసి అలా తినేసేలా చూస్తారెందుకు? అసలు నేను చెప్పే పాఠాలు మీ చెవికెక్కుతున్నాయా?' అని అడగలేదు. ఎందుకంటె–తను స్త్రీ.

యవ్వనంలో అడుగు పెడ్తున్న వాళ్ళనలా కదిపి, ఒకవేళ వాళ్ళలో ఆ ఉద్దేశ్యం లేకున్నా లేనిపోని ఆలోచనలు కలగ చేయడం భావ్యం కాదని.

ముఖ్యంగా ముందు వరస బెంచిలో కూర్చునే రవి చాలా గడసరి. రవీ, స్టాండ్ అప్! ఇప్పుడు నేనేం చెప్పాను?'' అతని చూపులు తన స్త్రీత్వానికి ప్రతీకలైన అన్నిటికేసీ ఆబగా చూస్తుండడం గమనించి భరించలేనట్లు ఒక రోజు హఠాత్తుగా నిలబెట్టింది శ్రీవిద్య.

అతను పాఠంకేసి మనసు లగ్నం చేస్తూంటే కదా, అడగ్గానే పాయింట్ చెప్పడానికి. "మేడం! మీరేం చెప్తున్నారంటే...'' గుటకలు మింగాడు తలొంచుకుంటూ, ఎక్కడ తన అన్యమనస్కం బయటపడిపోతుందోనన్న గిల్టీ కాన్షస్‌తో, 'ఇలాగైతే పరీక్షలేం రాస్తావ్? బాడీ ప్రజంట్, మైండ్ ఆబ్సెంట్...'' శ్రీవిద్య తేలిగ్గా నవ్వేసింది.

'నన్ను చూస్తూండడంతోనే చాలదు, పాఠమూ వినాలన్న ఇంగితం వుండాలి. అప్పుడే నువ్వు బాగుపడేది...' అనుకొంటూ అతన్ని కూర్చోమని చెప్పి తన పాఠంలోకి మళ్ళింది.

చిత్రంగా ఇదే రవి తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని అతని తండ్రిని పంపినపుడు ఖండితంగా చెప్పేసింది.

"మీ అబ్బాయి క్లాసులోనే సరిగా పాఠాలు వినడు. ఇంక ఇంట్లో ఏమాత్రం శ్రద్ధ చూపిస్తాడు?

"అలాంటి డిసిప్లిన్ లేని పిల్లలంటే నాకసహ్యం! అతను క్లాసులో పాఠం వినకుంటే, ఇంట్లో చదూకోకుంటే నాకొచ్చిన నష్టం ఏమీ లేదు''





కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

అంటూ రవికి ట్యూషన్ చెప్పడానికి తను ససేమిరా ఒప్పుకోలేదు.

అతని తండ్రి ఎక్కువ డబ్బు ఇస్తానని ఆశ పెట్టినా లొంగింది కాదు. అంతమంది వున్న క్లాసులోనే తనంటే అభిమానం చూపే అతను ఇలా ప్రైవేట్‌గా ఒకరెదుట ఒకరుగా వుంటే ఏ అఘాయిత్యం చేయడానికైనా వెనకాడడేమో?

ఈ కాలం పిల్లల్నెవరు నమ్మొచ్చారు?

అసలు ఈ పథకం వేసుకొనే తండ్రిని మభ్యపరిచి ఇలా తన దగ్గరకు బయలుదేర నిచ్చాడేమో?

వెరీ కన్నింగ్ క్రీచర్!

ఎంతో నచ్చచెప్పి చూసి లాభంలేక పోయేసరికి తల వేలాడేసుకెళ్తున్న రవి తండ్రిని చూస్తూ కొంచెం జాలిపడింది శ్రీవిద్య. ఈ సంగతి తన క్లోజ్ ఫ్రెండ్‌తో చెప్పుకుంది, ఆ వేళ మధ్యాహ్నం లంచ్ తీసుకొంటూ.

"చూడు శ్రీవిద్యా! లోకమే ఆకర్షణీయం. నువ్వు ఒకే సైడ్ ఆలోచిస్తున్నావ్. ఆ రవి నీకేసి ఆ దృష్టితోనే చూస్తున్నాడని ఎలా నిరూపించగలవ్? అందమైన వస్తువునూ, మనిషినీ ఆరాధనగా చూసే హక్కు ప్రతి ఒక్కరికీ వుంది. రవి ఉద్దేశ్యం ఇదేనని నువ్వెందుకు అనుకోకూడదు..."

"అలాగే అనుకునేట్లయితే ఇప్పుడేం చెప్పానని అతన్ని కదిపితే గిల్టీగా తలొంచుకున్నాడే...అది తప్పుడుద్దేశ్యం వాలకమేగా..." స్నేహితురాలు తనతో ఏకీభవించడం లేదని, తను నమ్మితే ఆమె కూడా నమ్మాలన్నట్లుగా చెప్పి చూసింది శ్రీవిద్య.

అదోలా నవ్వేసింది సూర్యకుమారి "మళ్ళీ నీ ట్రాక్‌లోకే వెళ్తున్నావ్. అతను పసివాడికిందే లెక్క.

"కొందరికి చూపులే కానీ చెవులుండవు. బహు కొద్ది మందికే రెండూ పనిచేస్తుంటాయి. నువ్వు అందగత్తెనని, నీ రూపం ఎడ నీకే అతిశయముందని ఈ రూపేణా నిరూపించుకుంటున్నావే కానీ నీ టీచింగ్ మీద నమ్మకం లేదు. అది చాలా ప్రభావితం చేస్తుంది కాబట్టే రవికి పక్కింట్లో నేనున్నా, నీతో సమానమైన క్వాలిఫికేషన్ నాకున్నా, నన్ను కాదని అతని తండ్రిని ట్యూషన్ కోసం నీ దగ్గరకే పంపాడంటే ఆలోచించు. స్కూలంతా టీచర్‌గా నీ పేరుఎలా మారుమ్రోగుతోందో..."

ఆలోచిస్తే సూర్యకుమారి వాదన కరెక్టేనని పించింది శ్రీవిద్యకు. ఓ నిర్ణయానికి వచ్చినట్లు ఆ మర్నాడే క్లాసయ్యాక "రవీ! మొన్నోమారు మీ నాన్నగారొస్తే ట్యూషన్ చెప్పలేనని ఏదో మూడ్‌లో రెఫ్యూజ్ చేశాను, ఏమనుకోకు! రేపట్నుంచే ట్యూషన్‌కు రా రాత్రివేళల్లో. స్కూలుకు సెలవైతే పగటిపూట పెట్టుకుందాం..." అని చెప్పింది.

"అలాగే మేడం!" అన్నాడు రవి ఆనందంగా.

అనతికాలంలోనే అతను బ్రిలియంట్‌గా, మంచి వాడుగా నిరూపించుకున్నాడు. ఇంతకు ముందు తను అతన్ని పొరపాటుగా అర్థం చేసుకున్నానన్న నిర్ణయానికొచ్చింది శ్రీవిద్య.

"నువ్వు చెప్పిందే కరెక్ట్ కుమారీ! రవి ఈ సంవత్సరం ఫస్ట్‌ర్యాంక్‌లో పాసయ్యాడు. అతని గురించి అపోహ పడినందుకు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నాను!" తన వంతు తప్పిదాన్ని స్నేహితురాలిముందు ఒప్పుకుంది శ్రీవిద్య.

"ఈ అవగాహన కొరవడబట్టే లేడీ టీచర్స్‌కూ, మగ స్టూడెంట్స్‌కూ చాలా చోట్ల గురు శిష్యుల అనుబంధం దెబ్బతింటోంది" అనుకుంది సూర్యకుమారి చిరునవ్వు నవ్వుతూ. ■

### చిట్కాలు

* ఆవుపాలు, ఆవు నెయ్యి కలిపి నెల రోజులు తీసుకుంటే జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఆయుర్వేదం చెబుతోంది.
* వీర్య వృద్ధికి తెల్లటి నీరుల్లిపాయల్ని కొద్దిగా వేడి చేసి ముక్కలుకోసి, నెయ్యి, చక్కెర, పెరుగులో కలిపి వారం పాటు తీసుకోవాలి.

\- ఉషాలక్ష్మి

వచ్చే సంచిక నుంచే ప్రారంభం!



డాక్టర్ కొడాలి రామకృష్ణ

ఫ్రీచెకప్

గుండె
రక్తపుపోటు
మెదడు
నరములు
సాధారణ వ్యాధులకు ఉచిత పరీక్షలు

రోగగ్రస్తులని నిర్ధారించిన కేసులలో



సఫోలా ఆయిల్ కేన్ ఉచితం!